TJ99 NEWS అనుక్షణం జనం కోసం
WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223
# తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నవత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రదించగలరు
సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 127 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | గురువారం 17 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00
PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM




## మెటాను ఇక సాధారణ మధ్యవర్తిగా పరిగణించలేం

- మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందే'
- కేంద్రం కీలక ప్రకటన!
- మెటాను ఇక సాధారణ ఇంటర్మీడియరీగా చూడలేమన్న ప్రభుత్వ వర్గాలు
- లీగల్ ఇమ్మ్యూనిటీపై తుది నిర్ణయం న్యాయస్థానాలదేనని వ్యాఖ్యలు



## గణేశ్ నిమజ్జనానికి వెళ్లి ఆరుగురు విద్యార్థుల మృత్యువాత

- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన గవర్నర్, సీఎం
- వినాయక నిమజ్జనానికి వెళ్లిన ఆరుగురు విద్యార్థులు మృత్యుఒడిలోకి చేరిన ఘటన సంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది
- దీంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ధరణి పేరిట దోపిడీ

- రూ.లక్షల కోట్ల ఆస్తి కొందరి చేతుల్లోకి మారింది
- ఉమ్మడి రాష్ట్రంలో సమస్యలపై చర్చ చేపట్టాలి
- తెలంగాణ ఏర్పాటు, 22ఏ జాబితా సమస్యలు, కోర్టు తీర్పులు అంశాలపై చర్చ చేపట్టాలి
- సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అసెంబ్లీలో 22ఏ మాట్లాడారు.
- ధరణితో ఇష్టారాజ్యంగా భూముల బదిలీ
- మాఫియా చేతుల్లోకి కోట్ల మంది డేటా
- త్వరలోనే ధరణి పార్ట్-2 అక్రమాలు బయటపెడతాం
- కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్

22ఏతో తెలంగాణ ప్రభుత్వం పేదలను వేధిస్తోందని ఆరోపణలు వచ్చాయన్న సీఎం రేవంత్ రెడ్డి... తమపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమపై వచ్చిన ఆరోపణల కారణంగా 22ఏ అంశంపై చర్చ చేపట్టామనని తెలిపారు. అసెంబ్లీలో 22ఏ సీఎం మాట్లాడారు. సమస్య జఠిలానికి కారణమెవరో వివరిద్దామని సభలో చర్చ చేపట్టామని, ప్రధాన ప్రతిపక్ష నేత సభకు రాలేదని తమ బాధ్యత నుంచి వెనక్కి పోలేదన్నాప. వివాదానికి ముగింపు పలకాలని సభ్యులు కోరితేనే చర్చ చేపట్టామని వెల్లడించారు. నాటి అవకతవకలు బయటపడతాయని భావించారు ఎల్‌నినో కారణంగా పంటలకు ఇబ్బందులు వస్తున్నాయనన్న రేవంత్ రెడ్డి ప్రధాన సమస్యలపై చర్చ నుంచి తప్పించుకునేందుకే విపక్షం యత్నిస్తోందని విమర్శించారు. చర్చ ద్వారా తమ లోపాలు బయటపడతాయని విపక్షం భావిస్తోందని, 22ఏలో బీఆర్ఎస్ హయాం నాటి అవకతవకలు బయటపడతాయని భావించారని వెల్లడించారు. "1965లో భూదాన్ చట్టం వచ్చింది. 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం 1 ఆఫ్ 70 చట్టం తెచ్చింది. గిరిజనుల భూములను




### లింగ సమానత్వ సూచీలో 131వ స్థానంలో భారత్

- 'గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్- 2026'ను విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్
- 131వ స్థానంలో నిలిచిన భారత్
- వరుసగా 16వసారి తొలి ర్యాంకు దక్కించుకున్న ఐస్‌లాండ్

### భారత్, అమెరికా ఉమ్మడి సైనిక విన్యాసాలు

- ఔలీ కొండల్లో డ్రోన్లు, ఆధునిక ఆయుధాలతో డ్రిల్స్
- ఉత్తరాఖండ్‌లో 'యుద్ధ అభ్యాస్-2026' 22వ ఎడిషన్ ఉమ్మడి సైనిక విన్యాసాలు
- డ్రిల్స్‌లో పాల్గొన్న 600 మంది సైనిక సిబ్బంది
- రాజస్థాన్‌లోని మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఆధునిక ఆయుధ వ్యవస్థల ప్రదర్శన



# భూభారతి కాదు.. భూహారితి

- చర్చకు పొంగులేటి వస్తారా?.. లేక సీఎం రేవంత్ వస్తారా?
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావు
- తాము ప్రభుత్వం అవినీతి మీద ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా వ్యక్తిగతంగా దాడి చేస్తున్నారు
- ఎన్నికల అఫడవిట్‌లో చూపించనవే సభలో రేవంత్‌రెడ్డి చెప్పారు
- భూభారతి స్కామ్ మీద సిట్టింగ్ జడ్జితో విచారణ ఎందుకు జరిపించరు?




హైదరాబాద్

తమ హయాంలో భూముల రిజిస్ట్రేషన్లు ఆగాయని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావు సవాల్ విసిరారు. తనతో చర్చకు మంత్రి పొంగులేటి వస్తారా?, లేక సీఎం రేవంతే వస్తారో? తేల్చుకోవాలని చాలెంజ్ చేశారు. తాము ప్రభుత్వం అవినీతి మీద ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా వ్యక్తిగతంగా దాడి చేస్తున్నారని ధ్వజమెత్తారు హరీష్‌రావు. (బుదవారం, సెప్టెంబర్ 16వ తేదీ) తెలంగాణ భవన్ నుంచి మీడియాతో మాట్లాడిన హరీష్‌రావు.. ఎన్నికల అఫడవిట్‌లో చూపించనవే సభలో రేవంత్‌రెడ్డి చెప్పారని హరీష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. బీఆర్ఎస్ హయాంలో రిజిస్ట్రేషన్లు ఆగాయంటే తన ముక్కును నేలకు




### మక్కాపై డ్రోన్ దాడి యత్నం.. స్పందించిన భారత్

- మక్కా సమీపంలో డ్రోన్ దాడి యత్నంపై భారత్ ఆందోళన
- దాడిని విజయవంతంగా తిప్పికొట్టిన సౌదీ అరేబియా
- ఇది ఉగ్రచర్యేనని, రెచ్చగొట్టే ప్రయత్నమని సౌదీ ప్రకటన
- సౌదీ సార్వభౌమాధికారంపై దాడులను ఖండించిన భారత్

# సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు అంగీకారం

- తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధం
- సీఎం రేవంత్‌రెడ్డితో తెలిపిన సింగపూర్ బృందం
- మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ ప్రణాళికలను అసెంబ్లీ ఛాంబర్ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి వారికి వివరణ
- గ్లోబల్ సమ్మిట్‌కు రావాలంటూ సింగపూర్ బృందాన్ని ఆహ్వానం
- మూసీ పునరుజ్జీవంతో నైట్ ఎకానమీకి ప్రోత్సాహం




హైదరాబాద్

తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ బృందం తెలిపింది. ఈ మేరకు అసెంబ్లీ ఛాంబర్లో సింగపూర్ ఇంధన వాణిజ్య విభాగం శాశ్వత కార్యదర్శి అగస్టిన్ లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డితో ప్రత్యేకంగా భేటీ నిర్వహించింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టడమే కాకుండా రాష్ట్రాభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారిని కోరారు. దీంతో పాటు రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలించే అంశాలు, ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల గురించి కూడా సీఎం వారికి సమగ్రంగా వివరించారు. సమావేశంలో సింగపూర్ ప్రతినిధి బృందానికి సీఎం రేవంత్‌రెడ్డి మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలను వివరించారు.

### కన్నడ లెజెండ్ అనంత్ నాగ్‌కు 'దాదాసాహెబ్ ఫాల్కే' పురస్కారం

- భారతీయ సినిమాకు చేసిన సేవలకుగాను ఈ పురస్కారం..
- సెప్టెంబర్ 22న గుజరాత్‌లో అవార్డు ప్రదానం
- అనంత్ నాగ్‌ను అభినందించిన ప్రధాని నరేంద్ర మోదీ
- 300కి పైగా చిత్రాలు, 'మాల్గుడి డేస్'తో దేశవ్యాప్త గుర్తింపు



# మీరపేట్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు





మను మయ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మహేశ్వరం నియోజకవర్గంలోని మీరపేట్ మున్సిపాలిటీ పరిధిలో మను మయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు,మీర్పెట్ కమిటీ సభ్యులు (అధ్యక్షులు)వల్లోజు బ్రహ్మాచారి (ప్రధానకార్యదర్శి) కలకొండ కిరణ్ చారి (కోశాధికారి)సుంకోజు మాధవాచారి (ఉపాధ్యక్షుడు) కాసోజు రామాచారి ఈ కార్యక్రమానికి మను మాయ సంఘం అధ్యక్షులు దంతోజు ప్రభాకర్ చారి ఆధ్వర్యం ననిర్వహించారు ప్రధాన కార్యదర్శి కాసోజ్ బాలీశ్వర చారి, కోశాధికారి వల్లోజు బ్రహ్మాచారి, వడ్ల చంద్రమౌళి చారి, వడ్ల వెంకటేష్ చారి,కమ్మరి మచంద్ర చారి తదితరులు పాల్గొన్నారు. మహిళా కమిటీ అధ్యక్షురాలు వి. రేణుక, ప్రధాన కార్యదర్శి కె మాధవి, కోశాధికారి ఎన్ వర్షిత, కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి మీరపేట్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, రాష్ట్ర మను మాయ సంఘం అధ్యక్షులు సుంకోజ్ కృష్ణమాచారి, సుంకోజు రమేష్ చారి మురుముల్లా బ్రహ్మ చారి రామరాజు మల్లాచారి లక్ష్మణ చారి భావోజు శిద్యేశ్వర చారి మహేశ్వరం నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాయాపల్లి కృష్ణమాచారి, బృందం కౌలే జగన్నాథం ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ చంపాపేట్ మను మాయ సంఘం అధ్యక్షులు నారోజు రాఘవేంద్ర చారి బృందం తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించారు. భక్తిశ్రద్ధల మధ్య పూజా కార్యక్రమాలు, అన్నదానంతో మీరపేట్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.

# భక్తిశ్రద్ధలతో తెల్లాపూర్ అంబేద్కర్ కాలనీరోడ్ నెంబర్ సెవెన్ 7 లో వినాయక చవితి ఉత్సవాలు

**ఏడు రోజుల పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు..**
**ఆదివారం అన్నదానం.. నిమజ్జనం రోజున చిన్నారులకు ప్రత్యేక ప్రసాదం**

**తెలుగు జ్యోతి సెప్టెంబర్ 16 సతెల్లాపూర్:**





పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని తెల్లాపూర్ అంబేద్కర్ కాలనీ రోడ్ నంబర్--7లో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. కాలనీ వాసులు, యువత, మహిళలు, చిన్నారుల భాగస్వామ్యంతో ఏడు రోజుల పాటు ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వినాయకుడి ప్రతిష్ఠాపనతో ప్రారంభమైన ఉత్సవాల్లో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహిస్తూ భక్తులను ఆకట్టుకుంటున్నారు.ఉత్సవాల సందర్భంగా ఉదయం, సాయంత్రం వేళల్లో గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తమ కుటుంబాలకు సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ప్రార్థిస్తున్నారు. కాలనీ మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. చిన్నారులు, మహిళలు, యువత ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

**ఆదివారం అన్నదానం**

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు. కాలనీ వాసులు, భక్తులు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలందరికీ అన్నప్రసాదం అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు భోజనం అందించడంతో పాటు, అందరూ కలిసి పండుగను ఆనందంగా జరుపుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.

**సాయంత్రం ఆటపాటలతో సందడి**

ప్రతిరోజూ సాయంత్రం వేళల్లో ప్రత్యేకంగా సరదా ఆటపాటలు, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, యువత కోసం వివిధ ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో కాలనీలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. భక్తి కార్యక్రమాలతో పాటు సామాజిక, సాంస్కృతిక ఐక్యతను పెంపొందించేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**ప్రత్యేక ఆకర్షణగా భారీ లడ్డూ**

ఈ ఏడాది వినాయకుడికి ప్రత్యేకంగా భారీ లడ్డూను తయారు చేసి నైవేద్యంగా సమర్పించనున్నారు. ఈ భారీ లడ్డూ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

**ప్రతి ఒక్కరికీ దేవుని ప్రసాదం**

నిమజ్జనం రోజున ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన అనంతరం భారీ లడ్డూ ప్రసాదాన్ని చిన్నారులకు అందించనున్నారు. పిల్లల ముఖాల్లో ఆనందం నింపడంతో పాటు, దేవుని ఆశీస్సులు ప్రతి కుటుంబానికి అందాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా అందరూ కలిసి వినాయక ఉత్సవాలను జరుపుకోవడం ద్వారా ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుందని వారు పేర్కొన్నారు.

ఏడు రోజుల పాటు జరిగే వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతం చేసేందుకు కాలనీ వాసులు సహకరిస్తున్నారు. చివరి రోజు నిర్వహించే నిమజ్జన కార్యక్రమాన్ని కూడా భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని గణనాథుడి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# భక్తిభావం నడుమ.. తుమ్మల సందడి!







**వినాయక నవరాత్రి వేడుకల్లో మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**
**కొల్లూరు చంద్రకళ గోపాల్ దంపతుల ఆహ్వానం..**
**ప్రత్యేక పూజలు, ఘన సత్కారం**

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 16 (తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్):**

అమీన్‌పూర్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గ్రామంలోని మాజీ కౌన్సిలర్ కొల్లూరు చంద్రకళ గోపాల్ దంపతుల నివాసంలో ప్రతిష్ఠించిన శ్రీ వినాయక స్వామివారి నవరాత్రి పూజా మహోత్సవాల్లో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆహ్వానం మేరకు మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు తదితరులతో కలిసి తుమ్మల పాండురంగారెడ్డి వేడుకలకు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

పూజా కార్యక్రమాల అనంతరం కొల్లూరు చంద్రకళ-గోపాల్ దంపతులు మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితో పాటు హాజరైన నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణపై అభినందనలు తెలిపారు.

వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని చాటుతాయని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు, మహిళలు, యువత, భక్తులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ బండలోని పలు వినాయక మండపాలను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 16 (తెలుగు జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వినాయక మండపం లో గల విఘ్నేశ్వరుడిని కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ ఎల్లమ్మబండ వినాయక భక్త బృందం ఏర్పాటు చేసిన వినాయకుని దర్శించుకోవడం జరిగిందని, అలాగే ఆల్విన్ డివిజన్ పరిధిలోని అనేక వినాయక మండపాలను అంగరంగ వైభవంగా ముస్తాబు చేసి వినాయక విగ్రహాలను భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరుగుతుందని, ఆ ఆదిదేవుడు వినాయకుని దివ్యమైన ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు కోరుకున్న కోరిన కోరికలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండప సభ్యులు, కాలనీవాసులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ముత్తంగి ఓఆర్ఆర్ బ్రిడ్జి కింద విషాదం..

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 16 (తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్)**



నర్సాపూర్ డిపో ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి
ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత.. మృతుడి ఆచూకీ కోసం పోలీసుల ఆరా

ఓ వైపు రహదారిపై వాహనాల రాకపోకలు.. మరోవైపు ఇంటికి చేరుకోవాలనే ఆతృత.. ఇంతలో జరిగిన ప్రమాదం ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. ముత్తంగి గ్రామ శివారులోని ఓఆర్ఆర్ బ్రిడ్జి కింద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో 30 నుంచి 35 ఏళ్ల వయస్సు గల వ్యక్తి ముత్తంగి ఓఆర్ఆర్ బ్రిడ్జి కింద రోడ్డు దాటుతున్న సమయంలో పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి వైపు వెళ్తున్న నర్సాపూర్ డిపోకు చెందిన టీజీ 35 జెడ్ 0061 నంబర్ గల ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. బస్సు డ్రైవర్ పెద్దోళ్ల శంకరయ్య అజాగ్రత్తగా, అతివేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు.

**ఆసుపత్రి నుంచి మృత్యువాతకు..**

బస్సు ఢీకొనడంతో వ్యక్తికి తలకు, శరీరంలోని పలు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికీ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున సుమారు 5.30 గంటలకు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

**కుటుంబానికి చేరని విషాద సమాచారం**

ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. మృతుడి వయస్సు సుమారు 30 నుంచి 35 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. అతడి కుటుంబ సభ్యులు, బంధువుల ఆచూకీ కోసం పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే లేదా ప్రమాదానికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

**పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్:**
**8712661839, 944568141**

## వినాయక చవితి సందర్భంగా పద్మావతి ప్లాజాలో అన్నదానం



**భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదల స్వీకరణ**

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 16 (తెలుగు జ్యోతి) :**

వినాయక నవరాత్రుల సందర్భంగా కూకట్‌పల్లి పద్మావతి ప్లాజాలో 'ప్లాజా కా రాజా' పేరుతో కొలువుదీరిన గణనాథుడి సన్నిధిలో బుధవారం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పద్మావతి ప్లాజా గ్రౌండ్ ఫ్లోర్‌లో శివకృష్ణ--న్యూ వెంకటేశ్వర మొబైల్స్, రాఘవ--రవిచంద్ర మొబైల్స్, భాస్కర్--భాస్కర్ మొబైల్స్, వెంకట్‌రెడ్డి--ఏ.జె. మొబైల్స్, ప్రసాద్--ప్రసాద్ మొబైల్ ఫిక్సర్, రాజేష్--బాంబే డైయింగ్ వారి సహకారంతో అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానికులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో నిర్వాహకులు, వ్యాపారులు పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ చేశారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## మూసాపేట్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు





**వినాయకుడి పూజల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బండి రమేష్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 16 (తెలుగు జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్‌లో తూము రజినీకాంత్ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వినాయకుడి ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, వినాయక చవితి పండుగ ప్రజలందరిలో భక్తి, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు కలగాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పుష్పారెడ్డి, తూము సంతోష్, ఎల్లారావు, సతీష్ గౌడ్, కర్రెమ్మ, ఇజాజ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో మానవత్వం పరిమళించింది...

**అనాథ పిల్లలతో వినాయక చవితి వేడుకలు.. అన్నదానం, ఆటలు, బహుమతులతో సందడిగా మహాన్ న్యూస్ సేవా కార్యక్రమం**

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 16 (తెలుగు జ్యోతి):**
**రిపోర్టర్ మన్నే ప్రసాద్**

వినాయక చవితి పండుగను కేవలం పూజలు, వేడుకలకే పరిమితం చేయకుండా... ఆ పండుగ స్ఫూర్తిని సేవా కార్యక్రమంగా మలిచారు. ఆప్యాయతకు దూరమైన చిన్నారుల మధ్యకు వెళ్లి వారితో కలిసి భోజనం చేస్తూ, వారితో ఆటలు ఆడుతూ, బహుమతులు అందిస్తూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. దీంతో అమీన్‌పూర్‌లో బుధవారం మానవత్వం పరిమళించింది. మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక సీఈవో ఈడా సత్య ఈడా సుజాత. ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా అమీన్‌పూర్‌లోని మహిమా మినిస్ట్రీస్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎన్‌జీవో) లో అనాథ పిల్లల కోసం ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో చిన్నారులకు అన్నదానం నిర్వహించడంతో పాటు, వారితో ఆత్మీయంగా గడిపి పండుగ సంబరాలను పంచుకున్నారు.

**పండుగ అంటే పంచుకోవడమే...**

పండుగ రోజు ప్రతి ఇంట్లో ఆనందం వెల్లివిరుస్తుంది. అయితే తల్లిదండ్రుల ప్రేమకు దూరంగా ఉన్న చిన్నారులకు కూడా అదే స్థాయిలో పండుగ ఆనందం అందించాలనే ఉద్దేశంతో నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. చిన్నారులకు రుచికరమైన భోజనం, స్వీట్లు అందించి వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌ఓ మనోహర్, సీఎంసీ అధికారి, ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్. తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్ హాజరయ్యారు. చిన్నారులతో కలిసి భోజనం చేసి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. పిల్లలతో కొంతసేపు గడుపుతూ వారి బాగోగులు, చదువు, ఆసక్తుల గురించి తెలుసుకున్నారు.

**భోజనం తర్వాత ఆటల సందడి...**

అన్నదానంతో కార్యక్రమం ముగియలేదు. పిల్లలు మరింత ఆనందంగా గడపాలనే ఉద్దేశంతో భోజనం అనంతరం ప్రత్యేకంగా క్రీడా పోటీలు, వినోదాత్మక ఆటలు నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా ఆటల్లో పాల్గొని సందడి చేశారు. ఒకరిని మించి మరొకరు ఉత్సాహంగా పాల్గొంటూ నవ్వులు పూయించారు. ఆటల్లో పాల్గొన్న సమయంలో పిల్లల ముఖాల్లో కనిపించిన ఆనందం, ఉత్సాహం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కొద్దిసేపు తమ బాధలను మరిచి ఆటల్లో మునిగిపోయిన చిన్నారులను చూసి కార్యక్రమానికి హాజరైన అతిథులు, నిర్వాహకులు సైతం ఆనందం వ్యక్తం చేశారు.

**చిరునవ్వులే అసలైన బహుమతి...**

క్రీడా కార్యక్రమాల అనంతరం చిన్నారులకు బహుమతులు అందజేశారు. ప్రతి చిన్నారికి గిఫ్టులు అందిస్తూ వారిని అభినందించారు. బహుమతులు అందుకున్న పిల్లల ముఖాల్లో కనిపించిన చిరునవ్వులు అక్కడి వాతావరణాన్ని మరింత ఆనందమయం చేశాయి.

"పిల్లల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమకు నిజమైన సంతోషం. వారికి ఒక పూట మంచి భోజనం పెట్టడం మాత్రమే కాకుండా, వారితో కలిసి సమయం గడపడం, ఆటలు ఆడించడం, చిన్న చిన్న బహుమతులు ఇవ్వడం ద్వారా పండుగ ఆనందాన్ని వారితో పంచుకోవాలన్నదే తమ ఉద్దేశం" అని నిర్వాహకులు తెలిపారు.

**సేవకు హద్దులు లేవు...**

సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంతగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని నిర్వాహకులు పేర్కొన్నారు. అనాథ పిల్లలకు అండగా నిలవడం, వారికి అవసరమైన సమయంలో ఆప్యాయతను అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు.

పండుగల సందర్భంగా ఆర్భాటాలకు ఖర్చు చేసే మొత్తంలో కొంత భాగాన్ని నిరుపేదలు, అనాథలు, అవసరంలో ఉన్నవారి కోసం వినియోగిస్తే వారి జీవితాల్లో ఆనందాన్ని నింపవచ్చని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

**సమాజానికి స్ఫూర్తిదాయకం: ఆర్‌ఓ మనోహర్**

ఈ సందర్భంగా ఆర్‌ఓ మనోహర్ మాట్లాడుతూ... పండుగను అనాథ పిల్లల మధ్య జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ప్రేమకు దూరంగా ఉన్న చిన్నారులకు కేవలం ఆహారం అందించడం మాత్రమే కాకుండా, వారితో ఆప్యాయంగా గడపడం, వారి ఆనందంలో భాగస్వాములు కావడం ఎంతో గొప్ప విషయమన్నారు.

అనాథ పిల్లలకు అండగా నిలవడం కేవలం కొందరి బాధ్యత కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. పండుగను సేవతో ముడిపెట్టి చిన్నారుల్లో ఆనందాన్ని నింపిన నిర్వాహకులను ఆయన అభినందించారు.

**సేవా కార్యక్రమానికి సహకారం...**

ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో జర్నలిస్టులు ఎం. నవీన్, ఎం. ప్రసాద్,మిద్దె మల్లేష్ యాదవ్, అందించిన సహకారం కీలకంగా నిలిచింది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ చిన్నారులతో కలిసి సమయం గడుపుతూ వారిని ఉత్సాహపరిచారు. వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం ద్వారా పండుగ ఆనందం ఒకచోట మాత్రమే కాకుండా... ప్రేమ, ఆప్యాయత, సేవ రూపంలో మరొకరి జీవితంలోకి చేరితేనే పండుగకు అసలైన అర్థం ఉంటుందనే సందేశాన్ని అందించింది.



**అన్నదానం... ఆ తర్వాత ఆటలు...**
**చివరగా బహుమతులు...**

రోజంతా సాగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల ముఖాల్లో కనిపించిన చిరునవ్వులే నిర్వాహకులకు అసలైన పండుగ కానుకగా మారాయి. "వారి ఆనందమే మా సంతోషం" అంటూ నిర్వాహకులు పేర్కొనడం ఈ కార్యక్రమం వెనుక ఉన్న సేవా భావానికి అద్దం పట్టింది. మొత్తంగా అమీన్‌పూర్‌లో జరిగిన ఈ వినాయక చవితి వేడుకలు పూజలు, ప్రసాదాలకే పరిమితం కాకుండా... అన్నదానం, ఆప్యాయత, ఆటలు, బహుమతులు, చిరునవ్వులతో మానవత్వానికి ప్రతీకగా నిలిచాయి.

## పాపిరెడ్డి నగర్ కమిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలి



**పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రాన్ని అందించిన బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 16 (తెలుగు జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి జోన్ ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ లోగల శ్రీశ్రీశ్రీ వీరంజనేయ శివాలయం ఆవరణలో కమిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలంటూ బుధవారం బస్తి కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అరేకెపుడి గాంధీని కలిసి వినతి పత్రాన్ని అందిస్తూ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, కె.వి.రాజు అధ్యక్షుడు ఆడెపు ప్రభాకర్ నేతలు ఆనంతరాములు, జీవి కన్నారావు. తిరుపతి రెడ్డి. పి శంకర్ రెడ్డి డి రామ్ రెడ్డి వనం ఆంజనేయులు, ఏ చంద్రశేఖర్ రెడ్డి. చంద్రయ్య ముత్యం వెంకట్ రెడ్డి , పి.శంకర్ రెడ్డి, కనకా రెడ్డి. పందు గౌడ్, శ్రీనివాస్ , సత్యనారాయణ రెడ్డి శ్రీకాంత్ భాస్కర్ గుప్తా శ్రీలత, లక్ష్మీ సులోచన.తదితరులు పాల్గొన్నారు.

## నీటి కాలుష్యాన్ని పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మట్టి గణేష్ లను పూజించాలి





**గత 28 సంవత్సరాల నుండి వినాయక విగ్రహాన్ని పెట్టి పూజిస్తున్నాం**
**పిఎన్ఆర్ కమిటీ అధ్యక్షుడు పొన్నాల నాగరాజు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 16 (తెలుగు జ్యోతి) :**

కూకట్‌పల్లి ఆస్బెస్టాస్ కాలనీ పిఎన్ఆర్ గల్లి కా గణేష్ కమిటీ లో గత 28 ఏళ్ల నుండి 5 కుటుంబాలు కలిసి వినాయక విగ్రహన్ని పెట్టి పూజిస్తున్నామని పిఎన్ఆర్ కమిటీ అధ్యక్షుడు పొన్నాల నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా పొన్నాల నాగరాజు మాట్లాడుతూ "మట్టి గణపతినే పూజిద్దాం...రంగు విగ్రహలాని మనేద్దం..మట్టి విగ్రహం ప్రకృతికి మేలు అని అన్నారు. నీటి కాలుష్యానికి అడ్డుకట్ట వేయడం అనేది మన పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని, జీవవైవిధ్యాన్ని కాపాడటానికి అత్యంత కీలకమైన అంశం అని, మన సంప్రదాయం మన బాధ్యత అని అన్నారు. కాలనీ వాళ్ళంతా కలిసికట్టుగా కమిటి ఒక షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజూ నిత్య పూజలు జరుపుకోవడం చాలా గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధీర్, ఠాకూర్, సోని, మనోహర్, మనస, గోలి అర్జున్ రావు, సీత, శ్రీనివాస్, కమిటి అధ్యక్షుడు సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు, సంధ్య పాలుగొన్నారు.

# మాట ఇచ్చారు.. 24 గంటల్లోనే పని మొదలుపెట్టారు!









**అమీన్‌పూర్, సెప్టెంబర్ 16 (తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్):**

మార్కెట్ సమస్యపై తుమ్మల పాండురంగారెడ్డి వేగవంతమైన చర్యలు సాయిరాం ఎన్‌క్లేవ్ ఫేజ్--2 వద్ద స్థల చదును.. వ్యాపారులకు ప్రత్యామ్నాయ వేదిక మాటకు విలువ.. సమస్యపై తక్షణ స్పందన. అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో గురువారం, ఆదివారం నిర్వహించే కూరగాయల మార్కెట్‌కు సంబంధించి వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారం చూపే దిశగా మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అడుగులు వేశారు. నిన్న మార్కెట్ వ్యాపారులతో సమావేశమై సమస్యలను తెలుసుకుని, పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చిన ఆయన.. 24 గంటలు గడవకముందే పనులను ప్రారంభించడం చర్చనీయాంశంగా మారింది.

**స్థలం చూసి.. యంత్రాలు దించి..**

సాయిరాం ఎన్‌క్లేవ్ ఫేజ్--2 సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని బుధవారం తుమ్మల పాండురంగారెడ్డి స్వయంగా పరిశీలించారు. మార్కెట్ ఏర్పాటుకు అనువుగా లేని స్థితిలో ఉన్న స్థలాన్ని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో జేసీబీ యంత్రాలను రప్పించారు. చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించడంతో పాటు స్థలాన్ని చదును చేసే పనులను ప్రారంభించారు. పనులు జరుగుతున్నంతసేపు అక్కడే ఉండి ఏర్పాట్లను పరిశీలించిన తుమ్మల.. వ్యాపారులకు స్టాళ్ల కేటాయింపు, కొనుగోలుదారుల రాకపోకలు, వాహనాల పార్కింగ్ తదితర అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని సూచించారు.

**వ్యాపారుల ఉపాధి.. ప్రజల సౌకర్యమే లక్ష్యం**

ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. నిన్నటి సమావేశంలో మార్కెట్ వ్యాపారుల సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు. వారి జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా తక్షణ పరిష్కారం చూపుతామని చెప్పిన మాట ప్రకారం మరుసటి రోజే పనులు ప్రారంభించామని పేర్కొన్నారు. గురువారం, ఆదివారం సంతలపై ఆధారపడే వ్యాపారులకు ఇబ్బంది లేకుండా మార్కెట్ స్థలాన్ని సిద్ధం చేస్తున్నామని, అదే సమయంలో ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్, రాకపోకలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆలస్యం కాకుండా అవసరమైన చోట తక్షణమే స్పందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తుమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్‌రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, మాజీ కోఆప్షన్ సభ్యుడు తలారి రాములు, గ్రామ పెద్దలు, మార్కెట్ వ్యాపార సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమే.

బైపాస్ రోడ్డు ప్రయాణంలో ప్రజలు ఎంత నరకయాతన అనుభవిస్తున్నారో ప్రయాణికులకు ప్రజలకు తెలుసు..
మా ఎమ్మెల్యే ఆరాటం( హెచ్ ఎం డి ఏ) నామ్స్ ప్రకారం బైపాస్ రోడ్డు విస్తీర్ణం ఉండాలి..
కూల్చుడు గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడితే విడ్డూరంగా ఉంది...
50 ఫీట్ల రోడ్డుతో ఎవరికి ఉపయోగం.. మాటలు నరకడం ఆపి రోడ్డు గుంతలను పూడ్చాలి..
మీ ప్రయోజనాల కోసం ప్రజలను ఎందుకు డైవర్ట్ చేస్తున్నారు..
ముగ్గురు సీఎంలు మారిన రాజు పార్కు ఎందుకు బాగు చేయలేదు..

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 16 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్..

సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే అసలు ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నంల కనిపిస్తున్నాయి అని మాజీ సి డి సి చైర్మన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి అన్నారు. బైపాస్ రోడ్డు విషయంలో మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఎ మ్మె ల్యే పై చేసిన వ్యాఖ్యలను బి.ఆర్.ఎస్ శ్రేణులు తిప్పి కొట్టారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి, రామప్ప మాజీ కౌన్సిలర్ ,

**పొన్న రాజేందర్ రెడ్డి కౌన్సిలర్,**

తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తో మాట్లాడారు. వ్యక్తిగత విమర్శలు, అనవసర ఆరోపణలు కాకుండా సంగారెడ్డి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడితే ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు. సంగారెడ్డి పట్టణ బైపాస్ రోడ్డుపై ప్రతిరోజూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు మాజీ ఎమ్మెల్యేకు తెలియవా? గుంతలు, ట్రాఫిక్ సమస్యలు, నెమ్మదిగా సాగుతున్న పనులతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బైపాస్ రోడ్డు పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించాలన్నదే మా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్.

50 అడుగుల రోడ్డుతో సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందా? లేక భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 80 అడుగుల రోడ్డుతో ట్రాఫిక్ సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపాలా? అనేది ప్రజలే ఆలోచించాలి. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ స్పష్టంగా చెబుతున్నది ఒక్కటే ప్రజలకు ఉపయోగపడే విధంగా రోడ్డు నిర్మాణం జరగాలి. భవిష్యత్తులో మళ్లీ రోడ్డు విస్తరణ అవసరం రాకుండా ఇప్పుడే సరైన ప్రణాళికతో పని పూర్తి చేయాలి. ఇక రోడ్డు పనుల నాణ్యత పై, పనులు ఎందుకు నెమ్మదిగా జరుగుతున్నాయి గడువులోగా ఎందుకు పూర్తి చేయడం లేదుప్రజలకు వివరించాలి. ఈమధ్య సీఎం వచ్చినప్పుడు ఐ బి ఆవరణలో రోడ్డు పనుల కోసం గోడలు కూల్చినప్పుడు, ఆగ మేఘాల మీద పనులు చేపట్టినప్పుడు ప్రజల ప్రయోజనాల గురించి ఆలోచించలేదా? ఇప్పుడు అభివృద్ధి పనుల విషయంలో మాత్రమే విమర్శలు చేయడం ఎందుకు అభివృద్ధి కోసం అవసరమైన చోట రోడ్డు విస్తరణ, ప్రభుత్వ ఆస్తుల మార్పులు, నిర్మాణ పనులు చేపట్టాల్సి వస్తే వాటిని నిబంధనల ప్రకారం పూర్తి చేయడం ముఖ్యం. ఎవరు చేసినా ఇదే ప్రమాణం ఉండాలి. ఎన్నికల సమయంలో సంగారెడ్డి పట్టణంలోని ప్రతి వార్డుకు 8 కోట్ల రూపాయల అభివృద్ధికి నిధులు ఇస్తాము అని హామీల పరిస్థితి ఏమిటి

**ఇటీవల ముఖ్యమంత్రి**

సంగారెడ్డికి వచ్చిన సమయంలో పట్టణానికి కొత్తగా ఎన్ని నిధులు మంజూరు చేశారు ప్రజలకు ముందుగా ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.

రాజీవ్ పార్కు అభివృద్ధి విషయంలో కూడా సంవత్సరాలుగా ముగ్గురు సీ ఎం లు మారిన ఒక్క పార్కును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి ఇంతకాలం ఎందుకు పడుతుంది గతంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కృషితో పట్టణ అభివృద్ధికి 50 కోట్ల నిధులు తీసుకువచ్చి పార్టీలకు అతీతంగా వార్డుల్లో



అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. సంగారెడ్డి ప్రజలకు కావాల్సింది రాజకీయ విమర్శలు కాదు.. అభివృద్ధి. మాటలు కాదు.. పనులు. హామీలు కాదు.. నిధులు. ప్రచారం కాదు.. నాణ్యమైన రోడ్లు. రోడ్డు పనులు వేగంగా పూర్తి చేయాలి. నాణ్యత ప్రమాణాలు పాటించాలి. ప్రస్తుతం ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలి. ప్రజల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని 80 అడుగుల రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేయాలి.

**ప్రజలను తప్పుదోవ పట్టించే మాటలు కాదు..**
**ప్రజలకు ఉపయోగపడే పనుల పై చర్చ జరగాలి.**

అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పై అనవసర ఆరోపణలు చేయడం మానుకొని, ప్రజల అసలు సమస్యలపై దృష్టి పెట్టాలి. సంగారెడ్డి ప్రజలు అమాయకులు కాదు. ఎవరు ఏం చేస్తున్నారు, ఎవరు ఏం మాట్లాడుతున్నారు, ఎవరి హాయంలో ఏ పని జరిగింది అన్నది ప్రజలకు తెలుసు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, లాడే మల్లేశం మాజీ కౌన్సిలర్, సంగారెడ్డి పట్టణ బి ఆర్ ఎస్ నాయకులు నవీన్, సురేష్, కసిని శ్రీకాంత్, విట్టల్, వాజిత్, తదితరులు ఉన్నారు.

# నేను బిల్డింగులు కూల్చకుండా బైపాస్ రోడ్ వేద్దామంటే స్థానిక ఎమ్మెల్యే అన్ని బిల్డింగులు కూల్చాలంటున్నాడు.

80 అడుగుల రోడ్డు కోసం 180 భవనాల కూల్చివేత అవసరమా
వారికి కోట్లలో నష్టపరిహారం చెల్లించడం సాధ్యమా
రూపాయలు 18 కోట్లు తెచ్చింది నేను.. కంప్లైంట్ లు చేస్తూ పనులు ఆపించేది స్థానిక ఎమ్మెల్యే.
కూల్చివేతలు లేకుండా బైపాస్ రోడ్డు అభివృద్ధి చేస్తాం..
బిల్డింగ్ యజమానులకు, ఫుట్ పాత్ వ్యాపారులకు నష్టం జరగకుండా, వాహనదారులకు

**ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం జరుగుతుంది.**





హెచ్ ఎం డి ఏ, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి బైపాస్ రోడ్ లో కాలినడకన పర్యటించిన తూర్పు జగ్గారెడ్డి.సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డులో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే మంగళవారం సాయంత్రం పర్యటించారు. బసవేశ్వర విగ్రహం నుంచి( ఎల్ ఐ సి కార్యాలయం) వరకు (హెచ్ ఎం డి ఏ )మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి కాలినడకన రోడ్డును పరిశీలించారు. బైపాస్ రోడ్డుపై ప్రస్తుతం ఉన్న రహదారి విస్తీర్ణాన్ని నాలుమూలల అధికాలతో కొలతలు తీయించారు. రోడ్డు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, సంగారెడ్డి బైపాస్ రోడ్డు అభివృద్ధి కోసం తాను రూపాయలు 18 కోట్ల నిధులు మంజూరు చేయించానని తెలిపారు. ప్రజలకు, వ్యాపారులకు ఎలాంటి నష్టం కలగకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నదే తన ఉద్దేశం అన్నారు. ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే 80 అడుగుల రోడ్డు కోసం నిర్మాణాలను కూల్చేయాలని చెబుతున్నారు. 80 అడుగుల రోడ్డు వేయాలంటే సుమారు 150 భవనాలు తొలగించాల్సి వస్తుంది. వారికి కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఆచరణలో సాధ్యమవుతుందా అని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రశ్నించారు. ఎలాంటి కూల్చివేతలు లేకుండా 50. అడుగుల రోడ్డును అభివృద్ధి చేయవచ్చని దీనివల్ల ప్రజల ఇల్లు, దుకాణాలు, మెట్లు తొలగించాల్సిన అవసరం ఉండదని చెప్పారు. ప్రజలకు నష్టం కలిగించే నిర్ణయాల కంటే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం అధికారులు పనిచేయాలని సూచించారు. నేను రూపాలు 18 కోట్ల నిధులు తీసుకొచ్చి రోడ్డు పనులు చేస్తుంటే, స్థానిక ఎమ్మెల్యే మాత్రం ఇంట్లో కూర్చుని అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. హెచ్ ఎం డి ఏ కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో పనులు నిలిచిపోయాయి అన్నారు. విజిలెన్స్ కు కూడా ఫిర్యాదులు చేస్తున్నారు. దీనివల్ల పనిచేయాల్సిన అధికారులు ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన అన్నారు. బైపాస్ రోడ్డు అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యేకు నిజంగా 80 అడుగుల రోడ్డు అవసరమని భావిస్తే, ప్రజల వద్దకు రావాలని, బైపాస్ రోడ్ లో ప్రజల వద్దకు వచ్చి కూల్చివేతలపై స్పష్టంగా మాట్లాడాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో ప్రజలకు ఆస్తి నష్టం కలిగించడం కాకుండా, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రహదారి విస్తరణ చేపట్టడం తన ఉద్దేశం అన్నారు.

# షైన్ హైస్కూల్ ఆరోపణల వ్యవహారంలో ఆసక్తికర మలుపు

ఎంఈఓ దామాల పుల్లయ్యకు ఆరోపణల ఉపసంహరణ లేఖ...
హెచ్ఎం పి.నాగేశ్వరరావు కుట్రలోనే యాజమాన్యంపై బురద జల్లాం: నిజాలు ఒప్పుకుంటూ 10 మంది పూర్వ టీచర్ల షాకింగ్ వివరాలు!...

బోనకల్ సెప్టెంబర్ 16 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;

షైన్ హైస్కూల్ యాజమాన్యంపై గతంలో వచ్చిన ఆరోపణల నేపథ్యంలో గతంలో అక్కడ పనిచేసిన పాఠశాల ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యకు తాము చేసిన ఆరోపణల పై బుధవారం ఉపసంహరణ ఇచ్చారు. తాము అప్పటి తెలుగు ఉపాధ్యాయుడు మరియు హెడ్ మాస్టర్ గా పనిచేసిన పుచ్చకాయల నాగేశ్వరరావు చెప్పిన మాటలను నమ్మిన ఆరోపణలు చేశామని టీచర్లు తమ వివరణలో పేర్కొన్నారు.షైన్ హైస్కూల్పై మరియు పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్సార్ పాషాపై గతంలో పాఠశాలలో టీచర్గా మరియు హెడ్మాస్టర్ ఉన్న పి.నాగేశ్వర్రావుతో పాటు పనిచేసిన సుమారు 10 మంది ఉపాధ్యాయులు కూడా అప్పటి ఫిర్యాదులో భాగమయ్యారు. పాఠశాలపై మరియు యాజమాన్యంపై తీవ్రమైన ఆరోపణలు చేస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందనీ కానీ అవి కేవలం పి నాగేశ్వరరావే 10 మంది టీచర్స్ తీసుకొని యాజమా న్యంపై ఆరోపణలు చేసే పరిస్థితి తీసుకువచ్చారని అంతేకాకుండా,ఇతర యాజమాన్యంతో కుమ్మక్కై తమను ఉపయోగించుకున్నారని టీచర్లు ఆరోపించినట్లు సమాచారం.



**"విద్యార్థుల భవిష్యత్‌ను కూడా ఆలోచించలేదు"....**

పి.నాగేశ్వరరావు పాఠశాల యాజమాన్యంపై బురదచల్లేలా తమను ప్రేరేపించారని,ఆ సమయంలో విద్యార్థుల భవిష్యత్పై కూడా తాము సరైన ఆలోచన చేయలేకపోయామని ఉపాధ్యాయులు ఎంఈఓకు వివరించినట్లు తెలుస్తోంది.వాస్తవాలు పూర్తిగా తెలుసుకో కుండా ఒకరి మాటలను నమ్మడం తమ తప్పిదమని వారు పేర్కొన్నారు. ఒక పాఠశాలపై ఆరోపణలు చేసి,దానిపై చర్యలు తీసుకోవాలని కోరినప్పుడు దాని ప్రభావం యాజమాన్యంపై మాత్రమే ఉండదు. అక్కడ చదువుతున్న విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు మరియు వారి కుటుంబాలు కూడా ప్రభావిత మయ్యే అవకాశం ఉంటుంది. విద్యా సంవత్సరం మధ్యలో పాఠశాలను విడిచిపెట్టడం, ఇతర ఉపాధ్యా యుల్లో కూడా అనిశ్చితి ఏర్పడటం వంటి పరిణామాలు విద్యార్థుల చదువుపై ప్రభావం చూపితే, దాని బాధ్యత గురించి కూడా ఆలోచించాల్సిన బాధ్యత హెడ్ మాస్టర్ పై ఉంటుంది. కానీ పవిత్రమైన వృత్తిలో ఉండి కళంకం తీసుకురావడం సరికాదని "టీచర్ వృత్తి ఒక సాధారణ ఉద్యోగం కాదు. అది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన బాధ్యతనీ విద్యావేత్తలు అంటున్నారు. ఈ ఉప సంహరణ విషయం ఎవరినీ అవమానించడనీకి కాదని కేవలం విద్యార్థుల తల్లితండ్రులలో ఏర్పడిన అపోహలను తొలగించి, అందుబాటులోకి వచ్చిన కొత్త వాస్తవాలను ముందుంచడం మాత్రమేననీ పేర్కొన్నారు. తాము గతంలో చేసిన పిర్యాదులన్నిటిని వాపస్ తీసుకుంటు న్నామని పిర్యాదులో తెలియజేశారు.

## ముస్కీపేట వినాయకుడిని దర్శించుకున్న కర్క నాగరాజు



కూకట్ పల్లి, సెప్టెంబర్ 16 (తెలుగు జ్యోతి) :

కూకట్‌పల్లి నియోజకవర్గం, కైత్లాపూర్ డివిజన్‌లోని ముస్కీపేటలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గం ఐఎన్టియుసి అధ్యక్షుడు కర్క నాగరాజు సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో కర్క నాగరాజును ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్జున్, ఎల్లేష్, మల్లేష్, లీడర్ బాబు, కర్క లోహిత్ రాజ్, కార్తీక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చిరునోములలో వైభవంగా వినాయక చవితి వేడుకలు.. మూడో రోజు ప్రత్యేక పూజల్లో తెల్లబోయిన సుమన్ దంపతులు....



బోనకల్ సెప్టెంబర్ 16 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;

చిరునోముల గ్రామంలో 'టీమ్ హనుమాన్ కమిటీ' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి నవరాత్రి వేడుకలు మూడో రోజు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో సాగాయి. గ్రామ పంచాయతీ కార్యాలయానికి సమీపంలో నెలకొల్పిన గణనాథుని మండపంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.?ఈ పూజా మహోత్సవంలో తెల్లబోయిన సుమన్ - నాగలక్ష్మి దంపతులు పీఠంపై ఆసీనులై విఘ్నేశ్వరునికి శాస్త్రోక్తంగా, వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. లంబోదరునికి నైవేద్యాలు సమర్పించి, గ్రామాభివృద్ధి, ప్రజాక్షేమం కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా టీమ్ హనుమాన్ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి ఏటా గణేష్ ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది మొత్తం 11 రోజుల పాటు స్వామివారి నిమజ్జన మహోత్సవ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేశామని వెల్లడించారు.ఇప్పటికే పూర్తయిన మూడు రోజుల వేడుకలు భక్తుల విశేష ఆదరణ మధ్య ఘనంగా జరిగాయని, మిగతా రోజులలో కూడా రోజూ వివిధ రూపాల్లో ప్రత్యేక అలంకారాలు, పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగుతాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.మూడో రోజు జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో చిరునోముల గ్రామానికి చెందిన భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పూజా కార్యక్రమాల అనంతరం కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. స్వామివారి నామస్మరణలతో గ్రామ పంచాయతీ పరిసర ప్రాంతం అంతా ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది.

## పొంగులేటి పై బి ఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు తగదు

మేకల మల్లిబాబు యాదవ్

**ఇల్లందు :** ఇల్లందు నియోజకవర్గం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనేక సంచలనాత్మక నిర్ణయాలతో పాలన చేస్తుంటే, ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని ఎక్కడ కోల్పోతామో అన్న భయం తో ప్రభుత్వ కీలక నేతలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, దానిలో భాగంగా రెవిన్యూ వ్యవస్థలో ప్రక్షాళన చేస్తూ ప్రజలకు అతి చేరువవుతున్న ప్రియతమ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# పోషకాహారంతో ఆరోగ్యకరమైన జీవనం...

**చింతకాని అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ పోషణ మాసం కార్యక్రమాలు...**
**ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి...**

చింతకాని సెప్టెంబర్ 16 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;





చింతకాని గర్భిణీలు, బాలింతలు, ఆరేళ్లలోపు చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార పదార్థాలతో తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. తొమ్మిదో జాతీయ పోషణ మహోత్సవంలో భాగంగా చింతకాని-2, చింతకాని-3, నరసింహపురం అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతకాని గ్రామ సర్పంచ్ మనోహర్బాబు ముఖ్య అతిథిగా హాజరై అంగన్వాడీ టీచర్లు స్వయంగా తయారు చేసిన టి హెచ్ ఆర్ వంటకాలను పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించడంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. అంగన్వాడీల ద్వారా అందించే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యకరమైన వంటకాలను తయారు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఐసీడీఎస్ చింతకాని సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి మాట్లాడుతూ..గర్భిణీలు, బాలింతలు, తల్లులు, ఆరు నెలల నుంచి ఆరేళ్లలోపు పిల్లల సంరక్షకులకు ఇంటికి అందించే టి హెచ్ ఆర్ పోషకాహార పదార్థాలతో రుచికరమైన వంటకాలను తయారు చేసుకునే విధానం, వాటి వినియోగంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అంగన్వాడీ టీచర్స్ భద్ర, బేబీ, అనూష, పద్మావతి ఆధ్వర్యంలో టి హెచ్ ఆర్ వంటకాల ప్రచారం, ప్రదర్శన, పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం సీత, వార్డు సభ్యులు బాబురావు, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు

# కూతురి జన్మదినం సందర్భంగా ఎంపీడబ్ల్యూ కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ...

**పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షుడు, ఉపసర్పంచ్ పల్లా కొండలరావు ఉదారత..**
**గ్రామీణ పారిశుద్ధ్య కార్మికులకు రూ. 10 వేల విలువైన బట్టలు బహుకరణ..**
**పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఏటా మొక్కలు నాటుతున్నామని వెల్లడి..**
**రేపు (గురువారం) పిల్లలకు 'వినాయక చవితి' క్విజ్ పోటీలు...**

బోనకల్ సెప్టెంబర్ 16 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;



మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్స్ కు "పల్లెప్రపంచం ఫౌండేషన్" అధ్యక్షులు, పంచాయతీ ఉపసర్పంచ్ పల్లా కొండలరావు నూతన వస్త్రాలను బహుకరించి తమ ఉదారతను చాటుకున్నారు.

?పల్లా కొండలరావు తన కూతురు పల్లా చైతన్య జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం పంచాయతీ పరిధిలోని బోయన సుధాకర్, దరిశ రాము, కొత్తపల్లి రమేష్, షేక్ హస్సాన్ సాహెబ్ లకు రూ. 10,000 విలువైన నూతన దుస్తులను (ప్యాంట్, షర్ట్, టీ-షర్ట్, టవల్స్) అందజేశారు.

**పర్యావరణం, సామాజిక సేవపై ప్రత్యేక శ్రద్ధ - పల్లా కొండలరావు...**

ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు పల్లా కొండలరావు మాట్లాడుతూ.. తమ ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ 17న తన కూతురు చైతన్య పుట్టినరోజు సందర్భంగా ఒక రోజు ముందుగానే ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గురువారం నాడు గ్రామంలోని పిల్లలకు ప్రత్యేకంగా క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు కొండలరావు వెల్లడించారు.

?ప్రస్తుతం పల్లా కొండలరావు చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గానే కాకుండా, మండల ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ పలు సామాజిక, సేవా కార్యక్రమాలతో ప్రజాదరణ పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రముఖులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి

**నీటి లభ్యతను బట్టి పంటల వైవిధ్యీకరణకు రైతులు ముందుకు రావాలి:**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

తెలుగుజ్యోతి బచ్చన్నపేట సెప్టెంబర్ 16



ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్లో నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయం పొందే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. బుధవారం బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి, బొనకొల్లూరు గ్రామాల్లో కలెక్టర్ పర్యటించి వివిధ పంటల క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో పంటల సాగు విధానాలు, దిగుబడులు, నీటి వినియోగం తదితర అంశాలపై చర్చించారు. మండల వ్యవసాయ పోషక కార్యక్రమం కింద సాగు చేస్తున్న కంది పంట, పంటల వైవిధ్యీకరణ కార్యక్రమం కింద సాగు చేస్తున్న పత్తి పంట క్షేత్రాలను కలెక్టర్ పరిశీలించారు. తక్కువ నీటి వినియోగంతో అధిక దిగుబడులు సాధించే పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం రైతు ఇమ్మడి జయపాల్రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన కలెక్టర్, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతిలో సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. జీవామృతం, ఘన జీవామృతం, వర్మీ కంపోస్ట్తో పాటు అవసరమైన రసాయన ఎరువులను సమతుల్యంగా వినియోగిస్తూ వరి, మిరప, కూరగాయల పంటలను సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు.

ఎల్నినో పరిస్థితుల కారణంగా నీటి లభ్యతపై ప్రభావం చూపే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు కంది, పత్తి, మిరప, కూరగాయలు తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. పంటల వైవిధ్యీకరణతో సాగునీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు రైతులకు మెరుగైన ఆదాయ అవకాశాలు కల్పించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, మండల వ్యవసాయ అధికారి బజ్జూరి దివ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు అజయ్, కర్ణాకర్, సర్పంచ్ ఆరె రవికుమార్, ఉప సర్పంచ్ చింతల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి



వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, కంచి మహేందర్

బాలానగర్, సెప్టెంబర్ 16 (తెలుగు జ్యోతి) :

సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని కోరుతూ బీజేపీ తెలంగాణ విమోచన కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ / మండల రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, కంచి మహేందర్ పాల్గొని, తెలంగాణ విమోచన చరిత్రను భావితరాలకు అందించేందుకు బీజేపీ ప్రతిపాదించిన "తెలంగాణ సప్త సంకల్పాలు" అమలు చేయాలని కోరారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడంతో పాటు, సర్దార్ వల్లభభాయ్ పటేల్ స్మారక చిహ్నం, హైదరాబాద్--తెలంగాణ విమోచన మ్యూజియం, జిల్లా స్థాయిలో స్మృతి కేంద్రాలు, పాఠ్యపుస్తకాల్లో విమోచన చరిత్ర, చారిత్రక ప్రాంతాల్లో స్మారక స్తూపాలు, తెలంగాణ విమోచన పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. విమోచన పోరాటంలో అమరవీరుల త్యాగాలను గౌరవిస్తూ, తెలంగాణ విమోచన చరిత్రను శాశ్వతంగా పరిరక్షించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్, బాలానగర్, మూసాపేట, అల్లాపూర్ ప్రాంతాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్గీయ గడ్డం వెంకటేశ్వరరావుకు ఘన నివాళి.. అండగా ఉంటామన్న చింతకాని జర్నలిస్టులు...




చింతకాని సెప్టెంబర్ 16 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;

చింతకాని గ్రామానికి చెందిన క్రీస్తుశేషులు గడ్డం వెంకటేశ్వరరావు దిన దిశ కర్మల కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకాని మండల మీడియా ప్రతినిధులు (పాత్రికేయులు) పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.?ఈ కార్యక్రమంలో భాగంగా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కాసేపు మౌనం పాటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వెంకటేశ్వరరావు కుటుంబానికి మీడియా మిత్రులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ధైర్యం చెప్పారు.?కార్యక్రమంలో చింతకాని మండల మీడియా ప్రతినిధులు అంబటి శాంతయ్య, జొన్నలగడ్డ మల్లేశ్వరి, శెట్టి సురేష్, సురేందర్, గడ్డం విజయ్, జి. పిచ్చయ్య, జి. రామారావు, కోటేశ్వరరావు, తిరుపతి చారి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# తాతా మధును మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపిన చింతకాని మండల బీఆర్ఎస్ నాయకులు...

**ప్రజా సమస్యలపై ధైర్యంగా పోరాటం కొనసాగించాలని పిలుపు...**

చింతకాని సెప్టెంబర్ 16 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;

తెలంగాణ శాసనసభ, శాసనమండలి సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేసిన సస్పెన్షన్ను నిరసిస్తూ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసిన గౌరవ ఎంఎల్సీ శ్రీ తాతా మధు కి చింతకాని మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సంఘీభావం తెలిపారు.?ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎంఎల్సీ తాతా మధు ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "మేము చేయని నేరానికి మమ్మల్ని బాధ్యులను చేస్తూ శాసనమండలి నుండి సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ కుహనారాజకీయాలకు నిదర్శనం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అమలుకాని 420 హామీలు, అలవికాని ఆరు గ్యారెంటీల అమలుపై, వారి అనైతిక పరిపాలనపై అసెంబ్లీలో ఎక్కడ నిలదీస్తామోనన్న భయంతోనే తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి మమ్మల్ని కుట్రపూరితంగా సస్పెండ్ చేశారు." అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ఈ అన్యాయమైన సస్పెన్షన్ ఉదంతాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు ఎవ్వరూ అధైర్యపడకూడదని, ధైర్యంగా నిలబడి ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగించాలని ఉద్బోధించారు. రాబోయే బీఆర్ఎస్ 3.0 ప్రభుత్వంలో ప్రతి అన్యాయానికి 'డబుల్ రిప్లై' ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మాజీ మండల నాయకులు మంకెనా రమేష్, చింతకాని మండల శాఖ మాజీ కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, రామకృష్ణాపురం గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు పిన్నెల్లి శ్రీను, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగయ్య నారపోగు, సర్పంచ్ పరిశుద్ధ రావు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు దర్శ బాలకృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కొమ్ము కృష్ణ, నాయకులు నాదెండ్ల వెంకటేష్, తుమ్మలపల్లి శ్రీను మరియు ఇతర ముఖ్య బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక


# మీరపేట్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు







**మను మయ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

మహేశ్వరం నియోజకవర్గంలోని మీరపేట్ మున్సిపాలిటీ పరిధిలో మను మయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు,మీర్పెట్ కమిటీ సభ్యులు (అధ్యక్షులు) వల్లోజు బ్రహ్మాచారి (ప్రధానకార్యదర్శి) కలకొండ కిరణ్ చారి (కోశాధికారి)సుంకోజు మాధవాచారి (ఉపాధ్యక్షుడు) కాసోజు రామాచారి ఈ కార్యక్రమానికి మను మాయ సంఘం అధ్యక్షులు దంతోజు ప్రభాకర్ చారి ఆధ్వర్యం ననిర్వహించారు ప్రధాన కార్యదర్శి కాసోజ్ బాలీశ్వర చారి, కోశాధికారి వల్లోజు బ్రహ్మాచారి, వడ్ల చంద్రమౌళి చారి, వడ్ల వెంకటేష్ చారి,కమ్మరి మచంద్ర చారి తదితరులు పాల్గొన్నారు. మహిళా కమిటీ అధ్యక్షురాలు వి. రేణుక, ప్రధాన కార్యదర్శి కె మాధవి, కోశాధికారి ఎన్ వర్షిత, కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి మీరపేట్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, రాష్ట్ర మను మాయ సంఘం అధ్యక్షులు సుంకోజ్ కృష్ణమాచారి, సుంకోజు రమేష్ చారి మురుముల్లా బ్రహ్మ చారి రామరాజు మల్లాచారి లక్ష్మణ చారి భావోజు శిద్యేశ్వర చారి మహేశ్వరం నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాయాపల్లి కృష్ణమాచారి, బృందం కౌలే జగన్నాథం ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ చంపాపేట్ మను మాయ సంఘం అధ్యక్షులు నారోజు రాఘవేంద్ర చారి బృందం తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించారు. భక్తిశ్రద్ధల మధ్య పూజా కార్యక్రమాలు, అన్నదానంతో మీరపేట్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి

# బాలాజీ జ్యువెల్లర్స్ చోరీ కేసు ఛేదింపు

**నలుగురు నిందితుల అరెస్ట్.. బంగారం, వెండి స్వాధీనం**

**తెలుగుజ్యోతి, చందానగర్, సెప్టెంబర్ 16:**




చందానగర్ గౌతమి నగర్‌లోని శ్రీ బాలాజీ జ్యువెల్లర్స్‌లో తాళాలు పగులగొట్టి జరిగిన చోరీ కేసును చందానగర్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో మధ్యప్రదేశ్‌కు చెందిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. జూలై 31 అర్ధరాత్రి నుంచి ఆగస్టు 1 మధ్య గుర్తుతెలియని వ్యక్తులు జ్యువెల్లరీ దుకాణం తాళాలు పగులగొట్టి వెనుకవైపు ఉన్న ఎగ్జాస్ట్ ఫ్యాన్‌ను తొలగించారు. అనంతరం గోడలోని రంధ్రాన్ని పెద్దదిగా చేసి దుకాణంలోకి ప్రవేశించి, నిల్వ గది తాళాలు కూడా పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలను అపహరించారు. దుకాణ యజమాని నూకల శివశంకర్ ఫిర్యాదు మేరకు చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా చందానగర్ నేర పరిశోధన బృందం, కేంద్ర నేర పరిశోధన బృందం సుమారు 500 సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించి నిందితుల కదలికలను గుర్తించారు. నిందితులు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఉన్నట్లు గుర్తించి పోలీసులు అక్కడికి వెళ్లగా, మరో దొంగతనం కేసులో గ్వాలియర్ పోలీసులు వారిని అరెస్ట్ చేసినట్లు గుర్తించారు. అనంతరం న్యాయస్థానం ద్వారా పీటీ వారెంట్లు పొంది నిందితులను చందానగర్ పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో చోరీ చేసిన బంగారు, వెండి ఆభరణాలను నిందితుడు అతుల్ శర్మకు చెందిన భింద్ జిల్లా కథా గ్రామంలోని నివాసంలో దాచినట్లు వెల్లడైంది. దీంతో సెప్టెంబర్ 13న పోలీసులు మధ్యవర్తుల సమక్షంలో అతుల్ శర్మ ఇంట్లో సోదాలు నిర్వహించి 59.220 గ్రాముల కరిగించిన బంగారు ముద్ద, సుమారు రెండు కిలోల వెండి పట్టీలు స్వాధీనం చేసుకున్నారు. మరో కిలో వెండిని ఆశిష్ తోని అనే దుకాణ యజమానికి విక్రయించినట్లు నిందితులు వెల్లడించగా, అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

ఈ కేసులో లిఛోటూ అలియాస్ యోగేష్ మండేలియా (31), గోలు అలియాస్ రాజేష్ మండేలియా (35), అతుల్ శర్మ (30), శ్యామ్ సుందర్ కుష్వాహ్ (30)లిలను పోలీసులు నిందితులుగా గుర్తించారు. వీరంతా మధ్యప్రదేశ్‌కు చెందినవారిగా పోలీసులు తెలిపారు.

నిందితులను గ్వాలియర్ నుంచి చందానగర్‌కు తీసుకువచ్చి నేరం జరిగిన ప్రదేశంలో దృశ్య పునర్నిర్మాణం నిర్వహించారు. అనంతరం బుధవారం న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు నిందితులను న్యాయ కస్టడీకి తరలించారు.

ఆర్‌సీ పురం డివిజన్ ఏసీపీ చి.వై. శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో చందానగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్లు ఎ. శ్రీధర్ కుమార్, కె. ప్రదీప్ కుమార్, నేర పరిశోధన సిబ్బంది, కేంద్ర నేర పరిశోధన బృందం ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించారు. పోలీసు సిబ్బంది కృషిని ఉన్నతాధికారులు అభినందించి, తగిన పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు.

# కొంతమంది బి ఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాలు ఏం చేసిందని మాట్లాడుతున్నారు..

**తెలుగు జ్యోతి దినపత్రిక 16 సెప్టెంబర్**

**సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ తో మాట్లాడుతూ పది సంవత్సరాలుగా బి ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు చేసిన, సంక్షేమం, అభివృద్ధి గురించి మాట్లాడుతూ, మహిళలకు స్కీములు అమలు చేసింది, వృద్ధులకు పెన్షన్లు ఇచ్చింది, రైతులకు కరెంటు ఇచ్చి రైతాంగాన్ని చాలా సంబరపరిచింది, కార్మికులకు పని కల్పించింది, యువతకు ఉద్యోగాలు కల్పించింది, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించింది, బి ఆర్ ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేశారు.

**2014. 2023 కాలంలో**

**చేపట్టిన తెలంగాణ ప్రగతి పథకాలు....**

1. కళ్యాణ లక్ష్మి, 2 షాది ముబారక్, 3 షీ టీమ్స్, 4. వితంతు పింఛన్లు పెంపు, 5. వృద్ధాప్య పింఛన్లు, 6 వికలాంగుల పింఛన్ల పెంపు, 7. బీసీ మైనార్టీ, గురుకులాలు. 8. 9.రైతులకు వడ్డీ లేని రుణాలు, 10, మైక్రో ఇరిగేషన్, 11. పాడి రైతులకు ప్రోత్సాహం, 12. రైతుబంధు, 13. నేత కార్మికుల పింఛన్లు. 14, గీత కార్మికుల పింఛన్లు. 15, డయాలసిస్ బాధితుల పింఛన్లు, 16, ఎయిడ్స్ బాధితుల పింఛన్లు, 17, వృద్ధ కళాకారుల పింఛన్లు, 18, ఐటీ పాస్, 19, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు. 20, రైతు బజార్లు, 21, వాలి హౌస్ గ్రీన్ హౌస్ సబ్సిడీ, 22, ఆలయ పరిమితి పెంపు, 23, తెలంగాణ సోలార్ పవర్ పాలసీ, 24, సెన్సార్ వైద్యశాలలు, 25, డయాలసిస్ సెంటర్లు, 26, ఆరోగ్యశ్రీ కొనసాగింపు, 27, ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలు, 28, రైతులకు సబ్సిడీపై విత్తనాలు, 29, నీటి తీరువా రద్దు, 30, రేషన్ లో ఈపాస్, 31, కళ్ళు దుకాణాల పునరుద్ధరణ, 32, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ,పంట నష్టపరిహారం, 33, ఆరోగ్యలక్ష్మి, 34, సా ధార్ హోమ్ లు,35, అంబేద్కర్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ స్కీం. 36 స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్. 37 రైతులకు ఉచిత విద్యుత్. 38, బీసీ స్టడీ సర్కిల్. 39, గిరిజన మ్యూజియంలు,40, మిషన్ కాకతీయ, 41, మిషన్ భగీరథ, 42, హరితహారం, 43, చేప పిల్లల పంపిణీ, 44, గొర్రెల పంపిణీ, 45, ఆటో డ్రైవర్ల, జర్నలిస్టుల హెల్త్ స్కీమ్. 46, అన్నపూర్ణ క్యాంటీన్, 47, హోంగార్డ్స్ బీమా, జీతాల పెంపు. 48, కెసిఆర్ కిట్, 49, సఖి భరోసా సెంటర్లు. 50. మాతా శిశు దావఖానాలు, 51. బతుకమ్మ చీరలు పంపిణీ, 52. ఒంటరి మహిళలకు పింఛన్లు. 53, తెలంగాణ టీకా వాహనాలు. 54, గుడులలో దీప ధూప నైవేద్యాలు, 55, ఆత్మగౌరవ భవనాలు. 56, షాదీ కాణాలు,57, క్రిస్మస్ గిఫ్ట్ లు. 58 రైతు బీమా, 59 కంటి వెలుగు పథకం. 60 గ్రామాలలో క్రీడా మైదానాలు. 61 రైతు వేదికలు. 62 స్థలాల క్రమబద్ధీకరణ. 63 పోలీస్ వాహనాలు పోలీస్ శిక్షణ. 64, పసుమిత్ర. 65 పల్లె ప్రగతి వనాలు. 66 బస్తీ ధావాఖానాలు. 67 ధరణి పోర్టల్. 68 పట్టణ ప్రగతి. 69. బాల రక్షక్ వాహనాలు. 70 న్యూట్రిషన్ కిట్టు. 71 చేనేత బీమా, 72 మన ఊరి మనబడి, 73 నీరా కేఫ్ లు. 74 ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం బోర్డు విలీనం ప్రక్రియ. 75 ప్రతి జిల్లాకు కలెక్టర్ కార్యాలయాలు,ఎస్పీ భవనాలు. 76 ఎమ్మెల్యేలకు క్యాంపు ఆఫీసులు. 77 హైదరాబాద్ నిండా ఫ్లైఓవర్లు. 78 రాజధాని నుండి జిల్లా కేంద్రాలకు డబల్ రోడ్స్. 79 మండలాల పెంపు. 80, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు, రిక్రూట్మెంట్ లు. ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు బిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో చేసింది అని సంగారెడ్డి శాసనసభ్యులు, బి ఆర్ ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ తెలియజేశారు.




**జై కేసీఆర్.. జై కేటీఆర్.. జై హరీష్ రావు.. జై తెలంగాణ..**

# మధిర జీవి (జీవీ) అకాడమీలో ఫీజుల బాదుడు... సౌకర్యాలు సున్నా!...




**ఆట స్థలం లేక పిల్లల భవిష్యత్తుతో చెలగాటం ఆకాశాన్నంటుతున్న అడ్మిషన్, ట్యూషన్ ఫీజులు...**

**విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్...**

**మధిర సెప్టెంబర్ 16 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;**

మధిర పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థగా పేరుపొందిన జీవి అకాడమీ తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.నాణ్యమైన విద్య, మౌలిక వసతులు కల్పిస్తారని ఆశించి చేర్పిస్తే... అక్కడ సౌకర్యాలు నిల్, ఫీజుల వసూళ్లు మాత్రం ఫుల్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నర్సరీ నుంచి 10వ తరగతి వరకు వందలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ఇరుకు భవనాలకే పరిమితం చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఆట స్థలం ఏదీ... ఇరుకు గదుల్లోనే పాఠశాల!**

పిల్లల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అత్యవసరం. అయితే జీవి అకాడమీ యాజమాన్యం కనీస ఆట స్థలం (ప్లే గ్రౌండ్) కూడా లేకుండానే పాఠశాలను నడుపుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటలు ఆడుకోవడానికి స్థలం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.విద్యాశాఖ నిబంధనల ప్రకారం పాఠశాలకు తప్పనిసరిగా ప్లే గ్రౌండ్ ఉండాలి, కానీ ఇక్కడ ఆ నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టేశారు.?ఫీజుల పేరుతో జేబులకు చిల్లు! మరోవైపు కార్పొరేట్ స్కూళ్లను మించి ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కనీస సౌకర్యాలు కల్పించని యాజమాన్యం, రుసుముల విషయంలో మాత్రం వెనక్కి తగ్గడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, బుక్స్, యూనిఫామ్, ట్రాన్స్‌పోర్ట్ పేరుతో వేలాది రూపాయలు గుంజుతున్నారు.అడ్డగోలు ఫీజుల వల్ల సామాన్య,మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.?లక్షల రూపాయలు దండుకుంటూ పిల్లలకు కనీస సౌకర్యాలు కల్పించని జీవి అకాడమీ యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో విద్యాశాఖ కార్యాలయం ముందు, పాఠశాల ముట్టడికి వెనుకాడబోమని హెచ్చరిస్తున్నారు.

# చింతకాని మండలం గాంధీనగర్‌లో ఘనంగా 'స్త్రీ శక్తి భవన్' స్లాబ్ నిర్మాణం ప్రారంభం..



**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్, గాంధీనగర్ సర్పంచ్ ఓర్సు వీరభద్రం...**

**చింతకాని సెప్టెంబర్ 16 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;**

మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో మహిళా సాధికారతే లక్ష్యంగా నిర్మిస్తున్న 'స్త్రీ శక్తి భవన్' స్లాబ్ నిర్మాణ కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ తో కలిసి గాంధీనగర్ సర్పంచ్ ఓర్సు వీరభద్రం లాంఛనంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక వికాసానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని కొనియాడారు.డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తూ స్వయం ఉపాధికి ప్రభుత్వం బాటలు వేస్తోంది.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి వారి ప్రయాణ భారాన్ని తగ్గించింది.మహిళా సంఘాలు తమ సమావేశాలు, కార్యక్రమాలను అత్యంత గౌరవప్రదంగా నిర్వహించుకోవడానికి ప్రతీ గ్రామంలో 'స్త్రీ శక్తి భవనాల' నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయి.మహిళల సంక్షేమానికి, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి ఈ సందర్భంగా సర్పంచ్, నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు సట్టు వెంకటేశ్వర్లు, పెనుగొండ వెంకన్న, పలువురు ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం లో ఎమ్మెల్యే

**స్థానిక ప్రజా ప్రతినిధులకు సముచిత గౌరవం: ఎమ్మెల్యే నల్లమిల్లి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ప్రజా ప్రతినిధుల గౌరవానికి, ప్రోటోకాల్ కు భంగం కలగకుండా తగిన విధంగా గౌరవం ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం బిక్కవోలు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తేతలి సుమ అధ్యక్షతన జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రసంగించారు.బుధవారం మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదేళ్లలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం నుండి రూ. ఐదు కోట్ల అభివృద్ధి పనులు

# నిజాంపేట్‌లో అక్రమ షెడ్ల నిర్మాణానికి అండ ఎవరిది?

**అనుమతులు లేకుండానే భారీ షెడ్ ల నిర్మాణం?**
**నిజాంపేట్‌లో అక్రమ నిర్మాణానికి అండ ఎవరిది?**
**అధికారుల అలసత్వంపై అనుమానాలు..**
**ముడుపుల మాయపై ఆరోపణలు!**
**నిబంధనలకు తూట్లు.. నిజాంపేట్‌లో భారీ షెడ్ నిర్మాణం!**
**అధికారుల నిఘా ఎక్కడ? బడా బాబుల ఒత్తిడి ఉందా?**
**అక్రమ నిర్మాణంపై చర్యలు ఎందుకు లేవు?**
**ముడుపుల మాయనా.. అధికార దుర్వినియోగమా? స్థానికుల ప్రశ్నలు**
**"మమ్మల్ని ఎవరు ఏం చేస్తారు?"..**
**నిజాంపేట్‌లో నిర్మాణ దాదాగిరి?**
**నోటీసులు కాగితాలకేనా?.. నిర్మాణం మాత్రం యథేచ్ఛగా!**
**అధికారుల అలసత్వంపై స్థానికుల ఆగ్రహం..**
**ముడుపుల మాయపై అనుమానాలు**
**బడా బాబుల ఒత్తిడితోనే చర్యలు నిలిచిపోయాయా? సమగ్ర విచారణకు డిమాండ్**

తెలుగు జ్యోతి న్యూస్ నిజాంపేట్: సెప్టెంబర్ 16

నిజాంపేట్ మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా భారీ షెడ్ నిర్మాణం కొనసాగుతోందంటూ స్థానికుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిర్మాణ పనులు బహిరంగంగానే సాగుతున్నప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారుల పర్యవేక్షణ తీరుపైనా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**అనుమతులు ఉన్నాయా.. లేవా?**

ఫొటోల్లో కనిపిస్తున్న నిర్మాణానికి సంబంధించి మున్సిపల్ నుంచి అవసరమైన అనుమతులు పొందారా? నిర్మాణ ప్లాన్ ఆమోదించారా? అనుమతించిన ప్లాన్‌కు అనుగుణంగానే నిర్మాణం జరుగుతోందా? అనే అంశాలను అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. సంబంధిత పత్రాలు, అనుమతులు, తనిఖీ నివేదికలను ప్రజల ముందుంచాలని స్థానికులు కోరుతున్నారు.

**అధికారుల అలసత్వమేనా?**

నిర్మాణం దశలవారీగా కొనసాగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక కారణమేంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారా? నోటీసులు జారీ చేశారా? నిర్మాణాన్ని నిలిపివేయడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా? అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**'ముడుపుల మాయ'పై స్థానికుల అనుమానాలు**

ఈ వ్యవహారంలో అధికారులకు ముడుపులు అందాయనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు ప్రస్తుతం స్వతంత్ర ఆధారం లేదా అధికారిక నిర్ధారణ లేదు. అయినప్పటికీ ఇలాంటి ఆరోపణలు రావడానికి దారితీసిన పరిస్థితులపై ఉన్నతాధికారులు విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిజంగా ఎవరైనా లంచం తీసుకుని అక్రమ నిర్మాణానికి సహకరించినట్లు విచారణలో తేలితే సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

**బడా బాబుల ఒత్తిడి ఉందా?**

అక్రమ నిర్మాణాల విషయంలో సామాన్యులపై నిబంధనలు కఠినంగా అమలు చేస్తూ, ప్రభావశీలుల విషయంలో మాత్రం అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. ఈ నిర్మాణం వెనుక రాజకీయ, ఆర్థిక లేదా ఇతర ప్రభావశీల వ్యక్తుల ఒత్తిడి ఉందా? అధికారులు చర్యలు తీసుకోకుండా ఎవరైనా అడ్డుకుంటున్నారా? అనే కోణాల్లోనూ విచారణ జరగాలని స్థానికులు కోరుతున్నారు.

**'మమ్మల్ని ఎవరు ఏం చేస్తారు?' అనే దాదాగిరి?**

నిర్మాణదారుల వ్యవహారశైలిపైనా స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తమను ఏమీ చేయలేరన్న ధీమాతోనే నిర్మాణ పనులు కొనసాగుతున్నాయా? నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరించేందుకు ఎవరి అండదండలు ఉన్నాయి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి నిర్మాణదారుల వివరణ కూడా అధికారికంగా వెలువడాల్సి ఉంది.

**నిబంధనలు అందరికీ సమానమేనా?**

ప్రభుత్వ నిబంధనలు సామాన్యులకు ఒకలా,







ప్రభావశీలులకు మరోలా ఉండకూడదని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. అనుమతులు లేకుంటే నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, అనుమతులు ఉంటే వాటి వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరుతున్నారు.

**ఉన్నతాధికారుల జోక్యానికి డిమాండ్**

ఈ వ్యవహారంపై నిజాంపేట్ మున్సిపల్ అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణ అనుమతులు, భవన నిర్మాణ నిబంధనల పాటింపు, అధికారుల తనిఖీ రికార్డులు, గతంలో జారీ చేసిన నోటీసులు, తీసుకున్న చర్యలు వంటి అంశాలపై పూర్తి వివరాలు బయటపెట్టాలని కోరుతున్నారు. అక్రమ నిర్మాణం జరిగినట్లు విచారణలో నిర్ధారణ అయితే నిర్మాణంపై చర్యలతో పాటు, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారుల పాత్రపైనా విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆరోపణలపై నిజాంపేట్ మున్సిపల్ అధికారులు అధికారికంగా స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది

# శిథిలావస్థలో బోనకల్ తహసీల్దార్ కార్యాలయం: వర్షం వస్తే కురుస్తున్న నీరు....




**ప్రాణభయంలో సిబ్బంది, తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు!..**
**కూలేందుకు సిద్ధంగా ఉన్న భవనం: దెబ్బతిన్న గోడలు, ఊడిపడుతున్న పైకప్పు పెచ్చులు...**
**కార్యాలయంలో చేరుతున్న వర్షపు నీరు: తడిసిపోతున్న రికార్డులు, కంప్యూటర్లు...**
**సేవలు అందక నిత్యం నరకయాతన,**
**తక్షణమే నూతన భవనం నిర్మించాలి...**

బోనకల్ సెప్టెంబర్ 16 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్:

స్థానిక బోనకల్ తహసీల్దార్ కార్యాలయ భవనం తీవ్ర శిథిలావస్థకు చేరుకోవడంతో అటు అధికారులు, సిబ్బంది, ఇటు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ భవనం నిర్మాణం చేపట్టి దశాబ్దాలు కావడంతో పూర్తిగా పాతబడిపోయింది. భవనంలోని పలు చోట్ల గోడలు నిలువునా పగుళ్లు బారగా, పైకప్పు దెబ్బతిని సిమెంట్ పెచ్చులు ఊడిపడుతున్నాయి. ఎప్పుడు ఏ క్షణంలో పైకప్పు కూలి నెత్తిపై పడుతుందోనన్న భయాందోళనల మధ్యే సిబ్బంది ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్నారు.

**చినుకు పడితే జలమయం..**
**తడుస్తున్న రికార్డులు...**

ముఖ్యంగా వర్ష కాలంలో ఈ కార్యాలయ పరిస్థితి మరీ దారుణంగా తయారవుతోంది. వర్షాలు కురిసిన సమయంలో భవనం పైకప్పు నుంచి నీరు ధారగా కారి కార్యాలయం లోపలికి చేరుతోంది. దీంతో కార్యాలయంలోని అత్యంత కీలకమైన భూమి రికార్డులు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన దస్త్రాలు, కంప్యూటర్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తడిసి పాడైపోయే ప్రమాదం నెలకొంది. వర్షం వచ్చిన ప్రతీసారీ రికార్డులను కాపాడుకోవడానికి, నీటిని బయటకు తోడడానికే సమయం సరిపోతోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సమస్యల్లో ప్రజలు.. పట్టించుకోని పాలకులు...**

ఈ కార్యాలయానికి కుల, ఆదాయ, నివాస, భూసంబంధిత పాస్ పుస్తకాలు మరియు వివిధ ప్రభుత్వ పథకాల ధ్రువీకరణ పత్రాల కోసం ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు, రైతులు వస్తుంటారు. కార్యాలయంలో కనీస వసతులు లేకపోవడం, వర్షపు నీరు నిలవడం, భవనం కూలిపోతుందేమోనన్న భయంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దూర ప్రాంతాల నుంచి ఆశగా వచ్చే అర్జీదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

**నూతన భవనం నిర్మించాలని డిమాండ్...**

అధికారులు, సిబ్బంది, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. ఈ పాత భవనానికి తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని, ప్రజలకు, సిబ్బందికి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, అన్ని ఆధునిక సౌకర్యాలతో కూడిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని వెంటనే నిర్మించాలని గట్టిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

## 22 ,ఏ నిషేధిత జాబితాలో ఉన్న ప్రైవేట్ ,పట్టా భూములు, ఇంటి స్థలాలను వెంటనే నిషేధిత జాబితా నుంచి తొలగించాలి.



**మెదక్ పార్లమెంట్ టిడిపి హడక్ కమిటీ కన్వీనర్ ఇల్లెందుల రమేష్.**
**సంగారెడ్డి కలెక్టరేట్ లో, డి ఆర్ ఓ కు వినతిపత్రం ఇచ్చిన టిడిపి నాయకులు.**

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 16 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి టౌన్ న్యూస్, 22 ఏ నిషేధిత జాబితాలో ఉన్న ప్రైవేట్, పట్టా భూములు, ఇంటి స్థలాలను వెంటనే నిషేధిత జాబితా నుంచి తొలగించి, వాటి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని కోరుతూ ఈరోజు సంగారెడ్డి కలెక్టరేట్ లో డి ఆర్ ఓ కు మెదక్ పార్లమెంట్ టిడిపి కమిటీ కన్వీనర్ ఇల్లందుల రమేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 22 ఏ నిషేధిత జాబితాలో ప్రైవేట్, పట్టా భూములు, ఇంటి స్థలాలు ఉండడంతో వాటి రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా సంగారెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉందని డిఆర్ఓ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు 22 ఏ నిషేధిత జాబితా ఏర్పాటు చేయడం సమంజసమేనని, అయితే అధికారుల రికార్డుల లోపాలు, పొరపాట్ల కారణంగా, ప్రైవేట్, పట్టా భూములు మరియు ఇంటి స్థలాలు కూడా నిషేధిత జాబితాలో చేరడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పట్టాదారు పాసుబుక్, హక్కు పత్రాలు కలిగి ఉన్నప్పటికీ 22 ఏ జాబితాలో ఉండటంతో భూముల రిజిస్ట్రేషన్లు జరగక ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. కావున సంబంధిత రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించి, 22 ఏ నిషేధిత జాబితా నుంచి వెంటనే తొలగించి, ప్రజలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని డి.ఆర్.ఓ ను కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ టిడిపి ఆడ హక్ కమిటీ కన్వీనర్ ఇల్లెందుల రమేష్, టిడిపి సంగారెడ్డి నియోజకవర్గ నాయకులు బంద్ అన్న గౌడ్, మల్లేశం యాదవ్, కే ప్రకాశం రావు, బాబ్జి, హరి శంకర్, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో 'బేటీ బచావో--బేటీ పడావో' పోషకాహార అవగాహన సదస్సు

**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ ) నందు మహిళా, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 'బేటీ బచావో--బేటీ పడావో' పథకంలో భాగంగా బుధవారం విద్యార్థినులకు పోషకాహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ, కిశోర బాలికలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. బాలికల విద్య, సంరక్షణతో పాటు ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, బేటీ బచావో--బేటీ పడావో లక్ష్యాలను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం పోషణ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ కృష్ణ మాట్లాడుతూ, రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిత్య జీవితంలో స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాల ఆవశ్యకతను వివరించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా విద్యార్థినులు చదువుల్లోనూ, క్రీడల్లోనూ చురుగ్గా రాణించవచ్చని తెలిపారు. కార్యక్రమం అనంతరం విద్యార్థినులకు న్యూట్రిషనల్ కిట్ అందచేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారిణి (ఎస్ ఓ ) సరస్వతి, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వినోద్, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## బోర్‌వెల్ మోటార్ వైర్ల చోరీకి యత్నం భగ్నం

**ముగ్గురితో పాటు 16 ఏళ్ల బాలుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**షాబాద్ :-** షాబాద్ మండలం సంకేపల్లిగూడ గ్రామ శివారులో బోర్‌వెల్ మోటార్ వైర్లను కోసి చోరీ చేసేందుకు యత్నిస్తున్న ముగ్గురు వ్యక్తులతో పాటు 16 ఏళ్ల బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో చోరీకి యత్నిస్తున్నట్లు సమాచారం అందడంతో పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని నిందితులను పట్టుకున్నారు. పట్టుబడిన వారిని రామావత్ కిషన్, ఎస్లావత్ నరేష్, తేజావత్ చరణ్‌తో పాటు 16 ఏళ్ల బాలుడిగా గుర్తించారు. అనంతరం వారిని షాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. చట్టపరమైన ప్రక్రియ అనంతరం కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు షాబాద్ పోలీసులు తెలిపారు.

## శంకర్‌పల్లిలో ప్రారంభమైన వినోదాల ప్రదర్శన

**అమ్యూజ్‌మెంట్ పార్క్ అండ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్**

**శంకర్‌పల్లి :-** శంకర్‌పల్లి పట్టణ పరిధిలోని హైదరాబాద్ రోడ్డులో సౌత్ ఇండియన్ అమ్యూజ్‌మెంట్ పార్క్ అండ్ ఎగ్జిబిషన్‌ను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్‌పల్లి పట్టణంలో తొలిసారిగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకుల వివరాల ప్రకారం ఎగ్జిబిషన్‌లో వివిధ రకాల రైడ్స్, వినోదాత్మక ఆటలు, ఫుడ్ కోర్ట్, షాపింగ్, వినోద కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రవేశ రుసుము రూ.30గా నిర్ణయించారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10:30 గంటల వరకు, వారాంతాల్లో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, ఎస్సై దేవేందర్, కౌన్సిలర్లు ఫైముదా బేగం, సమీ, గిరిజ చంద్రశేఖర్, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు!

**లింగం చెరువు కట్ట మైసమ్మ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన సైబరాబాద్ సీపీ రమేష్**

**ట్రాఫిక్, లైటింగ్, పారిశుధ్యం, భద్రతా ఏర్పాట్లపై సమీక్ష**

**సూరారం సీఐ బాలరాజు ఆధ్వర్యంలో నిమజ్జన ఏర్పాట్ల పర్యవేక్షణ**

తెలుగు జ్యోతి న్యూస్ సూరారం : సెప్టెంబర్ 16







సూరారం: గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు పోలీసు, జీహెచ్ఎంసీ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగం చెరువు కట్ట మైసమ్మ వద్ద జరగనున్న గణేష్ నిమజ్జన ఏర్పాట్లను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ రమేష్, ఐపీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీమతి సృజన, కుత్బుల్లాపూర్ డీసీపీ శ్రీ ఎన్.కె. రెడ్డితో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన ప్రాంతంలో చేపడుతున్న ఏర్పాట్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రధానంగా పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, లైటింగ్, పారిశుధ్యం, చెరువు పరిసరాల నిర్వహణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు, గణేష్ విగ్రహాలు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. నిమజ్జన ప్రాంతంలో భద్రతా పరంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు బందోబస్తును పటిష్టం చేయడంపై కూడా చర్చించారు.

**సీఐ బాలరాజు ఆధ్వర్యంలో పర్యవేక్షణ**

సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా సూరారం సీఐ బాలరాజు ఆధ్వర్యంలో పోలీసు అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. నిమజ్జన మార్గాలు, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు తదితర అంశాలపై పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారు. అదేవిధంగా నిమజ్జన ప్రాంతంలో తగినంత వెలుతురు, పారిశుధ్య సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. చెరువు పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.

**ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా చర్యలు**

గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు శాఖతో పాటు జీహెచ్ఎంసీ, ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు స్పష్టం చేశారు. నిమజ్జనం సందర్భంగా భక్తులు, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు మరియు అధికారుల సూచనలను పాటించి సహకరించాలని కోరారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా పూర్తయ్యేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, జీహెచ్ఎంసీతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ రైతన్న సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం అమరవీరుల త్యాగాలతో కొత్త చరిత్రను నిర్మిద్దాం మచ్చా వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి





**భద్రాది కొత్తగూడెం** పాల్వంచ పట్టణంలోని నవభారత్ బస్తీలో జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ సిపిఎం పాల్వంచ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఈ సంవత్సరం ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ విర తెలంగాణ రైతన్న సాయుధ పోరాటం 19 45 నుండి 51 వరకు కొనసాగిందని ఈ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టు కార్యకర్తలు సంఘం సభ్యులు అమరులయ్యారన్నారు దొడ్డి కొమురయ్య చాకలి ఐలమ్మ వంటి మహోన్నతమైన వీరుల త్యాగాలతో నిర్మించబడ్డ తెలంగాణ ప్రాంతం నైజం మజా నవాబులకు వ్యతిరేకంగా ఉద్యమించిన చరిత్రను ఈ సభలో మచ్చ వెంకటేశ్వర్లు భరించడం జరిగింది. నైజాం నవాబులు రైతాంగానికి వ్యతిరేకంగా ప్రజలందరికీ బానిసలుగా చిత్రీకరించి భూములను బలవంతంగా లాక్కొని బానిసల్లాగా చూస్తున్న ప్రజల్లో చైతన్యాన్ని కలిగించి కమ్యూనిస్టు పోరాటాలను తగిలించి ఉద్యమాన్ని నిర్మించి తెలంగాణ ప్రాంతం నుండి నైజాములను తరిమి కొట్టిన చరిత్ర కమ్యూనిస్టుల దేనని ఆయన అన్నారు 10 లక్షల ఎకరాల భూమిని పంచి దున్నేవాడికి భూమి మీదక్కాలని నినాదాన్ని ఇచ్చిన కమ్యూనిస్టుల చరిత్ర స్వర్ణ అక్షరాలతో లిఖించేదగినదని ఆయన అన్నారు అటువంటి నేటి బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు వారి స్వార్ధ ప్రయోజనాలకు చరిత్రను వక్రీకరించి అబద్దాలను వల్లించి వీర తెలంగాణ చరిత్రను హిందువులకు ముస్లింల మధ్యలో జరిగిన ఘర్షణగా చిత్రీకరించి మనుషుల మధ్య తగాదాల సృష్టిస్తున్నారన్నారు వాటిని గమనించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వాడవాడల విర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలు నిర్వహిస్తున్నామన్నారు అమరవీరుల స్ఫూర్తితో ప్రజల సమస్యలపై నడుం బిగించాలని సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్ పట్టణ కార్యదర్శి పోదుల తులసీరామ్ పట్టణ కార్యదర్శి వర్గా సభ్యులు కే సత్య పట్టణ కమిటీ సభ్యులు బి కాంతి బి మాధవి శాఖ కార్యదర్శి బి సత్యమ్మ ఇందిర అరుణ లక్ష్మీ కుమారి పద్మ సునీత తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలో స్కెచ్ గోపాల్ లో హత్య





**ఆదిలాబాద్** :- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందుకు చెందిన రౌడీ షీటర్ మహ్మద్ నయీమ్ హత్యకు ఖమ్మం నగరంలోనే నిందితులు పథక రచన చేశారని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి వెల్లడించారు. ఈనెల 14వ తేదీన రాత్రి నాగోల్ బండ్లగూడలో నయీమ్ ను ప్రత్యర్థులు దారుణంగా నరికి చంపిన సంగతి తెలిసిందే. ఈ కేసును పోలీసులు ఛేదించిన సందర్భంగా సీపీ సుమతి ఘటనకు దారి తీసిన పరిస్థితులను బుధవారం మీడియా సమావేశంలో వివరించారు. ఆమె కథనం ప్రకారం.. హత్యకు గురైన నయీమ్, నిందితులు కనకం ఉమామహేష్, సయ్యద్ రబ్బానీ, ఓట్ల దినకర్ ఒకరికొకరు పరియస్తులు. వీరంతా ఉప్పల్, వనస్థలిపురం, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గతంలో నమోదైన పలు క్రిమినల్ కేసుల్లో ప్రమేయాన్ని కలిగి ఉన్నారు. అయితే ఇటీవల వీరి మధ్య ఏర్పడిన వైరం, బెదిరింపుల కారణంగా నయీమ్ ను అంతం చేయడానికి కనకం ఉమామహేష్, సయ్యద్ రబ్బానీ, ఓట్ల దినకర్ కుట్ర పన్నారు. ఇందులో భాగంగానే తన మాజీ జైలు సహచరుడైన రసుమల్ల సాకేత్ ను సయ్యద్ రబ్బానీ సంప్రదించాడు. నయీమ్ హత్యకు పథకంలో సాకేత్ వొల్లిపొల్ల మహేష్ ను అతని అనుచరులను చేర్చుకున్నాడు. ఈమేరకు నిందితులు ఈనెల 13వ తేదీన ఖమ్మంలో సమావేశమై, రాత్రి అక్కడే బసచేసి పథకం అమలు గురించి చర్చించారు. అనంతరం 14వ తేదీన హైదరాబాద్ కు తిరిగి వచ్చి రచించుకున్న పథకాన్ని అమలు చేసి నయీమ్ ను దారుణంగా హత్య చేశారు. ఈ హత్యోదంతంలో మొత్తం 13 మంది నిందితులు కాగా తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్లు సీపీ సుమతి చెప్పారు. అరెస్టయినవారిలో పుదుచ్చేరి రాష్ట్రం కొత్తపేటకు చెందిన సయ్యద్ రబ్బానీ (21), ఇల్లెందుకు చెందిన ఊట్ల దినకర్ (35), హైదరాబాద్ చంద్రాయణగుట్టకు చెందిన వొల్లిపొల్ల మహేష్ (23), ఛత్రినాకకు చెందిన రసుమల్ల సాకేత్ (26), విద్యానగర్ కు చెందిన ఆలకుంట వెంకట్ (22), చాంద్రాయణగుట్టకు చెందిన కొడిగంటి రాఘవేందర్ (27), ఛత్రినాకకు చెందిన వలపుదాసు చరణ్ గౌడ్ (18), ఖమ్మం కాల్వొడ్డుకు చెందిన మహ్మద్ భద్రుల్లా (44), ఖమ్మంలోని గృహకల్పకు చెందిన తోడేటి వెంకటేష్ (31) ఉన్నట్లు సీపీ వివరించారు. ఘటనలో మరో నలుగురు నిందితుల్లో ఇల్లెందుకు చెందిన కనకం ఉమా మహేష్ (32), చాంద్రాయణగుట్టకు చెందిన మహ్మద్ ఇస్మాయిల్ జబి, కొత్తగూడేనికి చెందిన భోలే, ఖమ్మానికి చెందిన కార్తీక్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుల నుంచి వేట కొడవలి, ఇనుప కడాయి, టయోటా కారు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును వేగంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని సీపీ సుమతి ప్రశంసించారు.

## పొంగులేటి పై బి ఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు తగదు

**మేకల మల్లిబాబు యాదవ్**

**ఇల్లందు :** ఇల్లందు నియోజకవర్గం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనేక సంచలనాత్మక నిర్ణయాలతో పాలన చేస్తుంటే, ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని ఎక్కడ కోల్పోతామో అన్న భయం తో ప్రభుత్వ కీలక నేతలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, దానిలో భాగంగా రెవిన్యూ వ్యవస్థలో ప్రక్షాళన చేస్తూ ప్రజలకు అతి చేరువవుతున్న ప్రియతమ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఈ వ్యాఖ్యలను పొంగులేటి ముఖ్య అనుచరులు, డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ తీవ్రంగా ఖండించారు బుధవారం నాడు జరిగిన పార్టీ కార్యకర్తలు, పొంగులేటి అభిమానుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సెంటిమెంట్ ద్వారా అధికారంలోకి వచ్చిన గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని ధ్వంసం చేయడం జరిగిందని, 58,59 జీవోలను కొత్తగా ప్రవేశపెట్టి ఎక్కడ ఖాళీ భూములు ఉంటే ఈ జీవో ను ఉపయోగించి టిఆర్ఎస్ నాయకులు భూ కబ్జాలు చేశారని, 1,25,000 కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయంగా మారిందని టిఆర్ఎస్ పార్టీ వారికి ఏటీఎం గా మారిపోయిందని ధరణి పేరుతో గ్రామంలో రెవిన్యూ వ్యవస్థను నిర్వీర్యపరచడం జరిగిందని, ధరణి పేరుతో పట్టాలు ఇవ్వకుండా అతి కఠినమైన నిర్ణయాలతో, భూ రిజిస్ట్రేషన్లు జరగలేదని, ఎంతో లోప భూయిష్టంగా ఉన్న ధరణి స్థానంలో అతి సులభంగా సామాన్యులు రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి వీలుగా భూభారతి ని ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రజలందరికీ పారదర్శకమైన పరిపాలన అందడంతో జీర్ణించుకోలేక, కనీసం అసెంబ్లీకి వచ్చి రాష్ట్ర పరిస్థితులను సభా దృష్టికి తీసుకురాలేని ప్రతిపక్ష నాయకుడు ఉండడం దురదృష్టమని వ్యాఖ్యానించారు ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనివ్వనని ఛాలెంజ్ చేసి, మాట ఇచ్చిన విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని, లేనియెడల వారికి తగురీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంటుందని, మీరు ఎంత జిమ్మిక్కులు చేసినా మళ్లీ వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బండిపాడు గ్రామపంచాయతీ బాధ్యులు గుగులోతు రవి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, బాదావత్ నాగరాజు,వడ్డెర సంఘం మండల అధ్యక్షులు, దేరంగుల తిరపయ్య, బండి ఉపేందర్, తురక బిక్షం మొగిలి శ్రీను, చల్ల మల్లయ్య పగిడిపల్లి రాములు, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం లో ఎమ్మెల్యే

**స్థానిక ప్రజా ప్రతినిధులకు సముచిత గౌరవం: ఎమ్మెల్యే నల్లమిల్లి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ప్రజా ప్రతినిధుల గౌరవానికి, ప్రోటోకాల్ కు భంగం కలగకుండా తగిన విధంగా గౌరవం ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం బిక్కవోలు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తేతలి సుమ అద్యక్షతన జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రసంగించారు. బుధవారం మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదేళ్లలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం నుండి రూ. ఐదు కోట్ల అభివృద్ధి పనులు జరగగా రెండు సంవత్సరాల మూడు నెలల్లో రూ. 17 కోట్ల పైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇది గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి వ్యత్యాసమని అన్నారు. ఇంకా పలు విషయాలు ఎమ్మెల్యే ప్రస్తావించారు. అనంతరం ఈ నెల 24 తో పదవీ కాలం పూర్తి చేసుకోనున్న బిక్కవోలు ఎంపీపీ తేతలి సుమ, మండల ఎంపిటీసీలను ఎమ్మెల్యే నల్లమిల్లి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జుత్తుక సూర్యకుమారి, కాకినాడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ రావాడ నాగు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ మండల సర్పంచులతో ఆత్రం సుగుణక్క సమావేశం

**గ్రామాల అభివృద్ధి, సర్పంచుల సమస్యలపై చర్చ**

**ఆదిలాబాద్** :- ఆసిఫాబాద్ జిల్లా మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులతో డీసీసీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గం ఇంచార్జి శ్యాంనాయక్ బుధవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతుల కల్పన, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు తదితర అభివృద్ధి అంశాలపై సర్పంచులతో చర్చించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు, సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. అలాగే పంచాయతీ రాజీవ్ గాంధీ సంఘటన్ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని సర్పంచులకు రోజ్ గార్డెన్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆత్రం సుగుణక్క తెలిపారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223